గ్రూప్ -1 ప్రిలిమ్స్ కట్టుదిట్టంగా నిర్వహించాలి

వీసీలో పాల్గొన్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, అధికారులు

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

పెద్దపల్లి, జూన్6: ఈ నెల 9న గ్రూప్ -1 ప్రిలిమ్స్‌ను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ నిర్వహణ, వానకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, తాగు నీటి సరఫరాపై జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడారు. ఈ నెల 9న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు గ్రూప్-1 ప్రిలిమ్స్ ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. వాన కాలం పంటకు అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, వాటి పంపిణీలో ఎక్కడా ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే మీడియా ద్వారా రైతులను అప్రమత్తం చేయాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్న వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలన్నారు. వేసవిలో ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీటిని విజయవంతంగా సరఫరా చేయడంలో అధికారులు సఫలీకృతులయ్యారని, ఇదే స్ఫూర్తితో రాబోయే 20 రోజుల్లో సైతం అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఇంటికి తాగునీరు అందించాలన్నారు. పాఠశాలలు పునఃప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫామ్ కుట్టించి అందజేయాలని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. సమీకృత కలెక్టరేట్ లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి దోమ ఆదిరెడ్డి, మిషన్ భగీరథ (ఇంట్రా) ఈఈ శ్రీనివాస్, డీపీవో ఆశాలత, డీఆర్డీవో రవీందర్, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

అవగాహన

పెద్దపల్లి, జూన్6: పట్టణంలోని పలు ప్రైవేట్ ఆస్పత్రులలో అగ్ని ప్రమాదాల నివారణపై అగ్నిమాపక అధికారులు అవగాహన కల్పించారు. గురువారం పట్టణంలోని ప్రణయ్, ఉదయ్ పిల్లల దవాఖానల్లోని అగ్నిమాపక సాధనాలను పరిశీలించి, సిబ్బందికి అవగాహన కల్పించారు. దవాఖానలో జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ డీ శ్రీనివాస్, ఫైర్‌మెన్ నరేందర్, హోంగార్డు రమేశ్, వైద్యులు ప్రణీత్, ఉదయ్‌కుమార్, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఎలిగేడు: బడిబాట ర్యాలీలో ఉపాధ్యాయులు

ముత్తారం: బడిబాట ర్యాలీలో ఉపాధ్యాయులు

పిల్లలను బడిలో చేర్పించాలి

- ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన
- 'బడిబాట'లో కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

కాల్వశ్రీరాంపూర్: కూనారంలో బడిబాట ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు

పెద్దపల్లిరూరల్, జూన్ 6: పిల్లలను బడికి పంపాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు మెరుగైన బోధనతో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అన్నారు. పెద్దబొంకూర్‌లో గురువారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడి మానేసిన విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తూ అడ్మిషన్ అర్హత పత్రాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. చదువు ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. ఉజ్వల భవిష్యత్ కోసం ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరి చదుకుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో మాధవి, హెచ్ఎం సుదర్శన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పెద్దపల్లిలో బడిబాట...

పెద్దపల్లి కమాన్, జూన్ 6 : పెద్దపల్లి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం అరుణ ఆధ్వర్యంలో బందంపల్లిలో ఉపాధ్యాయులు బడిబాట నిర్వహించారు. పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలని కోరారు. ఇక్కడ ఉపాధ్యాయులు కేవై రత్నం, సీతాబాయి, శారద, వాసంతి, సరళ, స్వప్న పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో..

కాల్వశ్రీరాంపూర్, జూన్ 6: మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట నిర్వహించారు. కూనారంలో ఎంఎన్‌వో మహేశ్, ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ప్రతిజ్ఞ చేయించి, పలువురు విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారు. కార్యక్రమంలో హెచ్ఎం కర్నె రాజు, సీఆర్పీలు, అంగన్‌వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి మండలంలో..

జూలపల్లి, జూన్ 6 : మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు 'బడి బాట' కార్యక్రమం ప్రారంభించారు. సర్కారు స్కూళ్లలో పిల్లల్ని చేర్పించాలని కోరుతూ ర్యాలీ తీశారు. పలు పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులు, స్వశక్తి సంఘాల మహిళలు సమావేశమయ్యారు. ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు, గ్రామైక్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎలిగేడులో..

ఎలిగేడు, జూన్ 6: మండల కేంద్రంలోని హైస్కూల్ నుంచి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వరకు బడి బాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పూర్వ విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు కూడలిలో బడి బాటపై ప్రతిజ్ఞ చేయించారు.

ధర్మారంలో..

ధర్మారం,జూన్6: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. సన్నాహక కార్యక్రమానికి తహసీల్దార్ రజిత హాజరయ్యారు. అనంతరం గ్రామంలో ఉపాధ్యాయులు ర్యాలీ తీశారు. ఎంఈవో పినుమల్ల ఛాయాదేవి, ఐకేపీ ఏపీఎం దేవరకొండ తులసీమాత,సీసీ-విజయలక్ష్మి,వీవో చైర్మన్ లహరి, మహిళా సభ్యులు,ఉన్నత,ప్రాథమిక పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మంథనిలో..

మంథని రూరల్, జూన్6: మండలంలో బడి బాట ప్రారంభమైంది. గుంజపడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో దాసరి లక్ష్మి ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం బడి బాట ప్రతిజ్ఞ చేసి, ర్యాలీని ఎంఈవో ప్రారంభించారు. ఉపాధ్యాయులు శివలీల, సురేశ్, పోచయ్య, భూమయ్య, రవీందర్, స్వామి, ప్రభాకర్ ,వామనమూర్తి, మాధురి పాల్గొన్నారు.

ముత్తారంలో..

ముత్తారం, జూన్ 6: ముత్తారం జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పద్మాదేవి ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. మండల కేంద్రంలో ర్యాలీ తీశారు. గ్రామంలోని అన్ని కుటుంబాలను సందర్శించి, ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఇక్కడ పాఠశాల ఉపాధ్యాయులు లింగం శ్రీనివాస్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

మంథని రూరల్: బడి బాటలో ఎంఈవో లక్ష్మి, ఉపాధ్యాయులు

ధర్మారం: ధర్మారం జడ్పీ ఉన్నత పాఠశాల ర్యాలీలో అధికారులు

దొంగతుర్తిలో సీసీ కెమెరాల ఏర్పాటు

ధర్మారం,జూన్6: శాఖ అధ్వర్యంలో దొంగతుర్తిలో పోలీస్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. నేరాల నివారణ, అసాంఘిక శక్తులను అరికట్టడానికి సీసీ కెమెరాల ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ టీ సత్యనారాయణ కోరారు. అనంతరం గ్రామస్తులు ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన విరాళాలు అందజేయటంతో ఎస్ఐ 16 సీసీ కెమెరాలను కొనుగోలు చేసి గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయించారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించిన ఎస్ఐ సత్యనారాయణను పెద్దపల్లి ఏసీపీ జీ కృష్ణ,సీఐ ఆర్ కృష్ణ అభినందించారు.

విజేతలకు అభినందన

పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్నసీఐ

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 6: ఖమ్మం జిల్లాలో జరిగిన సుమన్ సౌత్ కాన్ స్పోర్ట్స్ కరాటే-డి-అకాడమిక్ ఇండియా నిర్వహించిన నేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్-2024 పోటీల్లో రామగుండంకు చెందిన హయాన్ చంద్ కుంగ్‌పూ ఇంటర్నేషనల్ అకాడమీ విద్యార్థులు బంగారు పతకాలు సాధించగా, గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి అభినందనలు తెలిపారు. వన్‌టౌన్ పోలీస్టేషన్‌లో సీఐని కలిసిన బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు ఎండీ గౌస్, కార్తికేయ, విష్ణువర్ధన్‌తో పాటు సిల్వర్ మెడల్స్ సాధించిన విద్యార్థులను సీఐ అభినందించారు. ఇక్కడ కరాటే మాస్టర్ ఎం రాజేశం, కే రాములు, డీ సూర్యనారాయణ, తదితరులు ఉన్నారు.

సింగరేణి పాఠశాలలో ప్రవేశాలు

గోదావరిఖని, జూన్ 6: సింగరేణి సెక్టార్-2 ఉన్నత పాఠశాలలో ఒకటో తరగతి ఇంగ్లీషు మీడియంలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అధికార ప్రతినిధి ప్రకటనలో తెలిపారు. ఐదేళ్లు పూర్తయిన బాల బాలికల తల్లిదండ్రులు అడ్మిషన్లు పొందేందుకు పాఠశాలలో సంప్రదించాలని కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ తెలిపారు.

గాలివాన బీభత్సంపై రెవెన్యూ సర్వే

జ్యోతినగర్, జూన్ 6: గాలివాన బీభత్సంతో నష్టపోయిన బాధిత కుటుంబాల ఇండ్లను గురువారం తహసీల్దార్ ఆదేశాల మేరకు గురువారం ఎన్టీపీసీలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వినోద్ 20 ఇండ్లకు పైగా సర్వే చేపట్టారు. రెండు రోజుల క్రితం గాలివాన దుమారంతో పట్టణంలోని జంగాలపల్లి, మేరకాలనీ, ఇందిరమ్మకాలనీ, మల్కాపూర్‌లో నష్టపోయిన బాధితుల ఇళ్లకు వెళ్లిన ఆర్ఐ గాలివానకు లేచిపోయి పగిలిన రేకులు, ధ్వంసమైన గోడలు, వర్షానికి తడిసిన వంటసరుకులను పరిశీలించి పరిహారంపై వివరాలు సేకరించారు.

బొగ్గు ఉత్పత్తిపై సమీక్ష

గోదావరిఖని, జూన్ 6: సింగరేణి ఆర్జీ-1లో బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, రవాణాపై జీఎం చింతల శ్రీనివాస్ సమీక్షించారు. ఈమేరకు గురువారం తన కార్యాలయంలో అన్ని విభాగాఆల అధికారులతో సమావేశం నిర్వహించారు. జూన్‌లో సాధించాల్సిన ఉత్పత్తి, రవాణా,ఓబీ తరలింపు, నెలవారీగా నిర్దేశించిన ఉత్పత్తి, రవాణా ప్రణాళికలపై దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో ఇంజినీర్ రామ్మూర్తి, ఏజెంట్ సైదులు, చంద్రశేఖర్, ఎన్‌వీ రావు, వర ప్రసాద్, జితేందర్ తదితరులున్నారు.

టీబీ నిర్మూలనపై శిక్షణ

శిక్షణకు హాజరైన ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు

ఎలిగేడు, జూన్ 6: టీబీ నిర్మూలనపై ఎలిగేడు పీహెచ్‌సీలో వైద్యురాలు నిస్సీక్రిస్టీనా ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలకు గురువారం శిక్షణ నిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. 18 ఏళ్లు వయసు నిండిన వయోజనులందరికీ టీబీని నివారించడానికి బీసీజీ వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. అడల్ట్ టీబీ వ్యాక్సినేషన్ కాంపెయిన్ 3 నెలల పాటు జరుగుతుందని, ఇందులో భాగంగానే శిక్షణను ఇస్తున్నామన్నారు. అందరూ వ్యాది నివారణోపాయాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ సురేందర్, హెల్త్ ఎడ్యుకేటర్ రాజేశ్వరీదేవి, సూపర్‌వైజర్లు నాగమణి, లక్ష్మన్‌లు అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

సుల్తానాబాద్, జూన్ 6: సుల్తానాబాద్‌లోజిల్లా పద్మశాలీ సేవా సంఘం అడ్‌హక్ కమిటీ, మెడికవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శ్రీవాణి జూనియర్ పీజీ కళాశాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి దాదాపు 150 మందికి డాక్టర్ల బృందం , ఎండీ ఎమర్జెన్సీ ఫిజీషియన్ వేముల సత్యనారాయణ, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రతిష్టారావు చికిత్సలు నిర్వహించారు. సుల్తానాబాద్ మాజీ జడ్పీటీసీ ఐల రమేశ్, జిల్లా అడహక్ కమిటీ చైర్మన్ వల్సా నీలయ్య, రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, బత్తుల రమేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బూర్ల లక్ష్మీనారాయణ, అడహక్ కమిటీ జిల్లా సభ్యులు పెగడ చందు, డీవీఎస్ మూర్తి, పద్మశాలీ సంఘం సభ్యులు కొండ సత్యనారాయణ, ఆడెపు అంబదాస్, పెగడ పరుశరాములు, దేవసాని లక్ష్మీపతి, గాదాసు రవీందర్, సామల రాజేంద్రప్రసాద్, ఎల్లె రాజు, సుంక మహేశ్, సుంక శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంథని, జూన్ 6: మంథని విద్యుత్ ఉప కేంద్రంలో శుక్రవారం ఉదయం 6 నుంచి 10గంటల వరకు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని, దీనికి వినియోగదారులు సహకరించాలని వారు కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★Karimnagar-Hyd Highway Road, R.K.Colony Residential & Commercial 6 Guntas Plots are available. Contact on: 7780646886.
NT-327730

CHANGE OF NAME
I CH LATHA W/o ARMY No: 15331620H, Rank: HAV Name: Cherala Chiranjeevi, R/o. H.No. 7-31, Vill: Mallannapalli, Post: Rachapalle, Mandal: Ellandakunta, Dist: Karimnagar, State: Telangana, Pin: 505475, have changed my name from CH LATHA to CHERALA LATHA vide Affidavit sworn Before M SADAIAH Notaty, Jammikunta date: 1-6-2024.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

యువతి ప్రాణాలు కాపాడిన సీఐ

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 6: ఫోన్‌కాల్‌కు సకాలంలో స్పందించిన ఓ పోలీసు అధికారి యువతి ప్రాణాలు కాపాడిన సంఘటన గోదావరిఖనిలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. బుధవారం అర్ధరాత్రి పట్టణంలోని ఓ కాలనీకి చెందిన యువతి కుటుంబ కలహాలతో కలత చెంది గోదావరిలో ఆత్మహత్య చేసుకునేందుకు స్కూటీపై ఇంటి నుంచి బయలుదేరింది. దీంతో యువతికి సంబంధించిన వారు ఇక్కడ పని చేసిన పాత ఏసీపీ గిరిప్రసాద్‌కు ఫోన్‌లో సమాచారం అందించారు. ఏసీపీ వెంటనే గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డికి ఫోన్‌లో సమాచారం చేరవేశారు. ఆయన తక్షణమే స్పందించిన సీఐ ఆ యువతి ఫోన్ లోకేషన్ ద్వారా గుర్తించి గోదావరి బ్రిడ్జిపై పట్టుకున్నారు. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించడంతోనే యువతి ప్రాణాలతో బయటపడిందని పట్టణ ప్రజలు సీఐని అభినందించారు.

రేషన్‌షాప్‌పై విజిలెన్స్ దాడులు

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 6: పట్టణంలోని ఓ రేషన్‌షాప్‌పై గురువారం విజిలెన్స్, పౌరస రఫరాల శాఖ సంయుక్త దాడులు నిర్వహించారు. ఫైంక్లయిన్ ఏరియాలోని రాజేశ్వరి షాప్‌నెంబర్ 3612017పై దాడులు నిర్వహించారు. రికార్డులో ఉండాల్సిన బియ్యం నిల్వ కంటే 6.20క్వింటాళ్ల బియ్యం అధికంగా ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు షాప్‌ను, బియ్యాన్ని సీజ్ చేసి 6ఏ కేసు నమోదు చేశారు. దాడుల్లో విజిలెన్స్ సీఐ దినేశ్‌రెడ్డి, డీఎస్పీ ప్రేమ్‌కుమార్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున్‌రావు ఉన్నారు. పట్టణంలో రెండు రోజులుగా వరుసగా రేషన్ దుకాణాలపై విజిలెన్స్ దాడులు జరుగడంతో రేషన్ డీలర్లలో భయాందోళన నెలకొంది.

ఆర్జీ-1లో క్వార్టర్ల కౌన్సెలింగ్

గోదావరిఖని, జూన్ 6: సింగరేణి ఆర్జీ-1లోని శివాజీనగర్, హనుమాన నగర్, గాంధీనగర్‌లో సింగరేణి ఉద్యోగులకు స్థానిక ఆర్‌సీఓఏ క్లబ్‌లో క్వార్టర్ అలాట్‌మెంట్ కోసం కౌన్సెలింగ్ నిర్వహించారు. రోడ్డు వెడల్పు కింద పోతున్న పలు క్వార్టర్లకు స్పెషల్ క్వార్టర్ కౌన్సెలింగ్ ద్వారా వారికి నచ్చిన క్వార్టర్లను కేటాయించారు. పూర్తి పారదర్శకంగా అలాట్‌మెంట్ కమిటీ అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఏజీఎం లక్ష్మీనారాయణ, పీవో హనుమంత రావు, మదన్, సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వ నర్సయ్య యాదవ్‌కు నివాళి

కరీంనగర్ రూరల్/తెలంగాణచౌక్, జూన్ 6: బొమ్మకల్‌లోని లక్ష్మీనగర్ యాదవ, గొర్రెల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం కామ్రేడ్ కాల్వ నర్సయ్య యాదవ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆటోనగర్‌లోని కాల్వ నర్సయ్య యాదవ్ విగ్రహానికి యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు నగర సత్యనారాయణ యాదవ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాల్వ మల్లేశం యాదవ్, రవియాదవ్, సంఘం నాయకులు పూల మాలలు వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో యాదవ సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు కాల్వ శ్రీనివాస్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు కాల్వ అశోక్‌యాదవ్, కాల్వ రాజు యాదవ్, రాజ్‌కుమార్ యాదవ్, రవి, రాజన్న, సిరిసిల్ల జిల్లా యువజన సంఘాల అధ్యక్షుడు భూమి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారం విక్రయించాలి

పెద్దపల్లి: ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న మున్సిపల్ సిబ్బంది

కోల్‌సిటీ : తనిఖీ చేస్తున్న బల్దియా సిబ్బంది

- మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్

పెద్దపల్లి, జూన్6: హోటల్ యజమానులు నాణ్యమైన ఆహారాన్ని విక్రయించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు హోటళ్లపై సిబ్బంది తనిఖీలు చేశారు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని మున్సిపల్ డంప్ యార్డు వద్ద ఖననం చేశారు. ఇక్కడ హెల్త్ అసిస్టెంట్ సంపత్, జూనియర్ అసిస్టెంట్లు డీ రమాకాంత్, పీ అనిల్ కుమార్, వార్డు ఆఫీసర్ లక్ష్మినర్సయ్య, శానిటరీ ఇన్స్‌పెక్టర్ పులిపాక రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రెస్టారెంట్లలో నిరంతరం తనిఖీలు

కోల్‌సిటీ, జూన్ 6: ప్రజారోగ్యం దృష్ట్యా రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని రెస్టారెంట్లలో ఇక నుంచి నిరంతర తనిఖీలు ఉంటాయని కార్పొరేషన్ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ స్పష్టం చేశారు. కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి సిబ్బంది నగరంలోని వివిధ రెస్టారెంట్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. రెస్టారెంట్లలో మాంసం వంటకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొద్ది రోజులుగా పారిశ్రామిక ప్రాంతంలోని రెస్టారెంట్లలో నాణ్యత లేని బిర్యానీలు, ఇతర పదార్థాలు విక్రయిస్తున్నట్లు వస్తున్న ఆరోపణల దృష్ట్యా ప్రజారోగ్యం ప్రాధాన్యతగా ఇక మీదట రెస్టారెంట్లపై నిరంతరం నిఘా ఉంటుందన్నారు. రెస్టారెంట్లలో శుచి శుభ్రత పాటించాలని లేదంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలోని వివిధ మద్యం దుకాణాలకు అనుబంధంగా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన క్యాంటీన్లలో కూడా తనిఖీలు చేపడుతామని, అక్కడ నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయిస్తే తప్పకుండా బాధ్యులపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీలలో హెల్త్ అసిస్టెంట్ కిరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్, నాగభూషణం, సునీల్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ మధుకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఓడేడులో ఏల్పమ్మ వేడుకలు

ముత్తారం, జూన్ 6: ఓడేడులో గిరిజనుల ఆధ్వర్యంలో గురువారం ఏల్పమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన కుల పెద్దలు పొలం పోశాలు, పొలం గట్టయ్య మాట్లాడారు. ఏటా రోణికార్తె ప్రారంభం సందర్భంగా ఆనవాయితీ ప్రకారం దేవుడిని ప్రార్థిస్తూ మొక్కులు చెల్లించుకుంటామని తెలిపారు. ఇక్కడ గిరిజన కులస్తులు జంగ మొండయ్య, పొలం చిరంజీవి, పొలం లక్ష్మియ్య, తోట దివాకర్, బొడ్డు గట్టయ్య, కూన రాజేందర్, పొలం రాజయ్య, బొమ్మిడి మల్లేష్, పొలం నర్సయ్య, సుమన్, తిరుపతి, పొలం స్వామి, సతీష్, సంతోష్ పాల్గొన్నారు.

నియామకం

రామగిరి, జూన్ 6 : మున్నూరు కాపు మండల అధ్యక్షుడిగా కల్వచర్లకు చెందిన ముచ్చుకుర్తి శ్రీనివాస్‌ను నియమించినట్లు సంఘం రాష్ట్ర కన్వీనర్ మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కులస్తుల హక్కుల కోసం పోరాడుతానని తెలిపారు.

సమావేశం

రామగిరి, జూన్ 6: మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఐలపురం బ్రహ్మచారి ఆధ్వర్యంలో కార్పెంటర్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిలువేరు స్వామి హాజరై కార్పెంటర్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. లేబర్ కార్డు లేని కార్మికులకు తక్షణమే కార్డ్ తీసుకోవాలన్నారు. కార్డు వల్ల వచ్చే సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్, సదానందం, భాస్కర్, శ్రీనివాస్, శివమణి, నరేంద్రచారి, రమేశ్ ఉన్నారు.

నేడు సుందిళ్ల బ్యారేజీకి మంత్రి ఉత్తమ్ కుమార్

మంథని రూరల్, జూన్6: సుందిళ్ల బ్యారేజీని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సందర్శించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12.30 గంటలకు మంత్రి సుందిళ్ల బ్యారేజీని సందర్శించి, అక్కడ ఎన్‌డీఎస్ఏ సూచనల మేరకు జరుగుతున్న మరమ్మత్తు, వరద ముప్పు నివారణ పనులను పర్య వేక్షిస్తారు. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు అన్నారం బ్యారేజీ సందర్శనకు బయలుదేరుతారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

కోల్‌సిటీ, జూన్ 6: గోదావరిఖని మార్కండేయ కాలనీలో నూతనంగా నిర్మించిన పద్మశాలీ కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవానికి హాజరు కావాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌ను సంఘం నాయకులు కోరారు. ఈమేరకు గురువారం ఆయనను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజమల్లు, బూర్ల దామోదర్, పోపా అధ్యక్షుడు వడ్డెపల్లి దినేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు గుండేటి రాజేశ్, మహిళా సంఘం అధ్యక్షురాలు మాటేటి మౌనిక, మాటేటి సతీశ్, వేణు, శంకర్, తాటికొండ రవీందర్, సిరిపురం మా